క్లుప్తంగా

ఒంగోలు వెళ్లి పింఛన్ పంపిణీ



దర్శి: పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన వలంటీర్ కాసు రాంభూపాల్‌రెడ్డి ఒంగోలు రిమ్స్‌లో చికిత్స చేయించుకుంటున్న కోట నాగయ్యకు శనివారం ఒంగోలు వెళ్లి రూ.3 వేల పింఛన్ అందించారు. నాగయ్య ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో నాగయ్య కళ్లలో ఆనందం వెల్లివిరిసింది.

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ



మార్కాపురం టౌన్: స్థానిక కొప్పరపు వెంకటకృష్ణ నిలయం (రీడింగ్ రూమ్) ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగుల వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో నిలయం కోశాధికారి మల్లికార్జునరావు, విశ్రాంత ప్రిన్సిపాల్ డేవిడ్ స్టోన్, మేనేజర్ మల్లికార్జున, సభ్యులు పఠాన్ హుస్సేన్‌ఖాన్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందిస్తున్న కమిషనర్ రవీంద్ర, కౌన్సిలర్ హర్షిత తదితరులు

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఆయన వివిధ వార్డుల్లో క్రీడాకారులకు క్రీడా దుస్తులు, ట్రాక్ సూట్‌లు అందజేశారు. ఆటల్లో ప్రతిభ చూపి ఊరికి, రాష్ట్రానికి మంచిపేరు తీసుకునిరావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దారి వేముల హర్షిత, కె.నగేష్, వైఎస్సార్ సీపీ నాయకులు కరీంసా, హబీబుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.

జార్జి కాలేజీ ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ అందుకుంటున్న డాక్టర్ రాజబాబు

మార్కాపురం: డాక్టర్ సామ్యేలు జార్జి ఇంజినీరింగ్ కళాశాల కెమిస్ట్రీ విభాగం హెచ్‌ఓడీ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చిలకపాటి రాజబాబుకు ఫిలాసఫీ అఫ్ కెమికల్ ఇంజినీరింగ్‌లో రీసెర్చ్ చేసినందుకు శనివారం అనంతపురం జేఎన్‌టీయూ స్నాతకోత్సవంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. యూనివర్సిటీ వైస్ చాన్సలర్ రంగ జనార్దన్ చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఆదిమూలపు విశాల్, అడ్వైజర్ డాక్టర్ సతీష్, హెచ్‌ఓడీ మస్తానయ్య తదితరులు అభినందించారు.

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

పొదిలి: లాడ్జిల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట సైదులు హెచ్చరించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో లాడ్జిల యజమానులతో ఆయన సమావేశం నిర్వహించారు. గదుల కోసం , మంచాల కోసం వచ్చే వారి వివరాలు పక్కాగా రికార్డుల్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. వ్యక్తుల ఆధార్ కార్డు ప్రూఫ్‌గా తీసుకోవాలని సూచించారు. లాడ్జిల్లో గ్యాంబ్లింగ్, పేకాట, వ్యభిచారం, లిక్కర్ తాగించడం తదితర కార్యకలాపాలకు అనుమతిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

శాస్త్రవేత్తలుగా ఎదగాలి

మార్కాపురం: విద్యార్థులు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రముఖ వైద్యుడు జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.శరత్ ఆకాంక్షించారు. శాస్త్రీయ దృక్పథం వారోత్సవాల సందర్భంగా డివిజన్ స్థాయిలో నిర్వహించిన సైన్సు సంబరాల్లో విజేతలకు శనివారం సాయంత్రం కమలా స్కూల్లో బహుమతులు అందించారు. విజేతలైన నవీన, అనితారెడ్డి, శశికుమార్‌రెడ్డికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుల్లయ్య, జేవీవీ నాయకులు రవికుమార్, రామాంజనేయులు, సాయిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మెహతాబ్ మృతి

గిద్దలూరు రూరల్: పట్టణానికి చెందిన హైకోర్టు న్యాయవాది మైనుద్దీన్ భార్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మెహతాబ్ (53) అనారోగ్యం కారణంగా శనివారం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యం కారణంగా ఇబ్బందికి గురైన ఆమెను కుటుంబ సభ్యులు చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చేర్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతి చెందారు. ఆమె అంత్యక్రియలను హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ ఎక్స్ రోడ్డు వద్ద నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పండుగలా పింఛన్ల పంపిణీ



కొనకనమిట్ల: నాయుడుపేటలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న పింఛనుదారులు

కొనకనమిట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతల పింఛను రూ.3 వేలకు పెంచడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం గొట్లగట్టు, నాయుడుపేట ఎస్సీ కాలనీ, పాతపాడు, ముమ్మాయపాలెం తదితర గ్రామాల్లో పింఛన్ల పంపిణీ చేపట్టారు. రూ.3 వేలు పింఛన్ అందుకున్న అవ్వా, తాతలు, అక్కా, చెల్లెమ్మలు రెట్టించిన ఉత్సాహంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో పింఛను పంపిణీ కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. పింఛన్ రూ.3 వేలు చేసిన జగన్‌కు రుణపడి ఉంటామని పింఛనుదారులు పేర్కొన్నారు.

పొదిలి రూరల్: వైఎస్సార్ పెన్షన్ కానుక ఎంతో మంది అభాగ్యులకు ఆసరాగా నిలుస్తూ.. లక్షలాది పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతోందని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసఫ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వైఎస్సార్ పెన్షన్ పెంపు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత నెల వరకు ఇస్తున్న రూ.2,750 పింఛనును రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి రూ.3 వేలు చేసిందని పేర్కొన్నారు. పొదిలి మండలంలో మొత్తం 7140 పింఛన్లు ఉండగా, నూతనంగా 150 పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు డి.శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్‌బేగం, జి.చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, కె.నరసింహరావు, జి.శ్రీనివాసులు, శేషగిరిరావు, కె.బ్రహ్మారెడ్డి, వినోద్, పి.శ్రీనివాసులు, జాకీర్, జి.పిచ్చిరెడ్డి, ఫిరోజ్, ఎం.నరిసింహులు పాల్గొన్నారు.

అర్ధవీడు (కంభం): పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శనివారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు, నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. మండల పరిధిలో నూతనంగా మంజూరైన 59 పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆడుదాం ఆంధ్రా టీ షర్టులు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు చేగిరెడ్డి పోతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఏరువ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి పాల్గొన్నారు.

దర్శి: మాట తప్పని మడమ తిప్పని నేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని బసిరెడ్డిపల్లె సర్పంచ్ కేసరి రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గ్రామంలో శనివారం రూ.3 వేలు లెక్కన పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అన్నీ పథకాలను వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే పంపిస్తున్న సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకోలేనిదన్నారు. గతంలో తమ గ్రామంలో ఏ అవసరం వచ్చినా దర్శి వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు గ్రామంలో సచివాలయం, ఆర్బీకేలు ద్వారా అన్నీ సేవలు ఇక్కడే అందుతున్నాయని చెప్పారు. వైస్ సర్పంచ్ రెడ్డెం సుబ్బారెడ్డి, సచివాలయం కన్వీనర్ వేల్పూరి వెంకటేశ్వర్లు, గృహసారథి కొప్పుల శ్రీనివాసరెడ్డి, కొప్పుల అరుణ, సెక్రటరీ రవింద్రారెడ్డి,హెల్పర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

తాళ్లూరు (ముండ్లమూరు): పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి లక్ష్యమని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నూతన పింఛన్‌లను ఆయన పంపిణీ చేశారు. ఎంపీడీఓ కె.యుగకీర్తి, సర్పంచ్ చార్లెస్ సర్జన్ పాల్గొన్నారు.



పొదిలిలో పింఛను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు



అర్ధవీడు: పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



పింఛన్ అందజేస్తున్న రాంభూపాల్‌రెడ్డి



తాళ్లూరు: పింఛన్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ

రేపు పింఛన్ల పంపిణీ

కురిచేడు: వైఎస్సార్ పింఛను కానుకను ఈ నెల 8వ తేదీ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీఓ కుసుమకుమారి తెలిపారు. ఎంపీడీఓ ఆఫీస్‌కు రావాలన్నారు.

జన్ మన్ పథకంపై అవగాహన

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట తండా గ్రామ పంచాయతీలోని చెంచుకాలనీలో స్థానిక ఎంపీడీఓ హేమలత ఆధ్వర్యంలో శనివారం జన్ మన్ పథకంపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా ఇళ్లు, వైద్యం, విద్య, ఇంటింటికి మంచినీటి కుళాయి సదుపాయం కల్పించామని చెప్పారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, పార్టీ నాయకులు

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ

రాచర్ల: మండలంలోని ఒద్దులవాగుపల్లె పంచాయతీ పరిధి మేడంవారిపల్లెలో రూ.30 లక్షల వ్యయంతో మంజూరైన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నూతన నిర్మాణం కోసం శనివారం ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు చేతులు మీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో అమలుతో పాటు రైతులు విద్యుత్ కోసం ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సబ్‌స్టేషన్ నిర్మాణాలకు కూడా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఎలక్షన్ మూడు నెలలు ఉన్నా రాష్ట్రంలోని ప్రజలతో పాటు రైతుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వివరించారు. ఎంపీపీ షేక్ ఖాశింబీ, వైస్ ఎంపీపీ ఈదుల సుజాత, ఒద్దులవాగుపల్లె సర్పంచ్ అన్నపురెడ్డి వెంకటరంగారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బిజ్జం వాణి రాంభూపాల్‌రెడ్డి, పాండురంగారెడ్డి, పగడాల శ్రీరంగం, ఒంగోలు, మార్కాపురం ఈఈ పీవీ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, డీఈ శేషగిరిరావు, సబ్‌స్టేషన్ నిర్మాణం కోరకు స్థలం ఇచ్చిన దాత గుడిమెట్ట భూపాల్ పాల్గొన్నారు.

వైభవంగా ఏకోత్తర సహస్ర కలశాభిషేకం



దేవస్థానంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

రాచర్ల: మండలంలోని జేపీ చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి దేవస్థానంలో శనివారం ఆలయ అర్చకులు అన్నవరం పాండురంగాచార్యులు, సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఏకోత్తర సహస్ర కలశాభిషేకం, సుదర్శన హోమాన్ని అత్యంత వైభోగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం చైర్మన్ కన్నసాని చిన్న ఓబులేసు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, పగడాల శ్రీరంగం, ఆలయా కార్యనిర్వహణాధికారి బి.రమేష్, పాల్గొన్నారు.

కొచ్చెర్లకోటలో వికసిత భారత్ సంకల్ప యాత్ర



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి

దొనకొండ: మండలంలోని కొచ్చెర్లకోటలో శనివారం వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పి.శివారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించారు. పల్లెల పురోభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎంతో దోహదపడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్య చేస్తున్నారని ప్రజలకు శివారెడ్డి వివరించారు. గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, సర్పంచ్ కాటే వసంత, బీజేపీ నాయకులు రాజశేఖర్, తిండి నారాయణరెడ్డి, రవి శంకర్, శ్రీనివాసులు, వెంకటరామయ్య, సందు వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఏపీఎం జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భవిత ఆర్పీకి ఎంఈఓ అభినందన

దర్శి: ఇంటి వద్దే విద్య కార్యక్రమంలో భవితా రిసోర్స్ పర్సన్ సుబ్రహ్మణ్యం అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈఓ బి.రమాదేవి అన్నారు. జెండా చెట్టు వద్ద మస్తాన్‌బీ అనే దివ్యాంగురాలికి ఇంటి వద్దే విద్య అందిస్తున్న సమయంలో ఎంఈఓ రమాదేవి తనిఖీ చేశారు. ఎంఈఓతో మస్తాన్‌బీ కుటుంబీకులు మాట్లాడుతూ మూడు చక్రాల సైకిల్ కూడా అందించారని చెప్పారు. అలవెన్సులు విడుదల చేయించాలని ఎంఈఓను కోరారు.

మార్కాపురానికి గోశాల మంజూరు

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి వెల్లడి



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం పట్టణానికి గోశాలను మంజూరు చేస్తూ దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శనివారం విలేకరులకు తెలిపారు. కొండేపల్లి రోడ్డులోని దేవదాయశాఖ స్థలంలో గోశాల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మార్కాపురం పట్టణంలో గోవులు రోడ్లపై ఉండటంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఈ నేపథ్యంలో గోశాల ఏర్పాటు చేయాలని మంత్రి, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో మంజూరు చేశారని వివరించారు. గోశాల నిర్మాణం పూర్తి కాగానే పట్టణంలోని ఆవులను తరలించి ట్రాఫిక్ సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాగా ప్రభుత్వ నిర్ణయంపై శ్రీ లక్ష్మీచెన్నకేశవ గోశాల కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గోశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గోశాలకు గౌరవాధ్యక్షుడిగా ఎమ్మెల్యే, అధ్యక్షుడిగా మున్సిపల్ చైర్మన్, ఉపాధ్యక్షుడిగా పీఎల్‌పీ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వనజాక్షి వ్యవహరిస్తున్నారు.

బూచేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



పుస్తకాలు అందుకుంటున్న విద్యార్థులు



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న యూటీఎఫ్ సభ్యులు

దర్శి: బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు, మెటీరియల్స్, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌లు సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ రాచపూడి రత్నంలు చేతుల మీదుగా ట్యాబ్‌లు, పుస్తకాలు పంపిణీ చేశారు. తూర్పు చౌటపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని నాడు–నేడు, అమ్మఒడి వంటి మంచి పథకాలు ప్రవేశ పెట్టారని చెప్పారు. పీసీ చైర్మన్ రాచపూడి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు మారం నాగిరెడ్డి. భాస్కర్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు శనివారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్‌హై మాట్లాడుతూ.. పలువురు యూటీఎఫ్ సభ్యుల సహకారంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్ అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ప్రభుత్వ పాఠశాలలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ, యూటీఎఫ్ మండల కమిటీ సభ్యులు నాసర్‌మహమ్మద్, కామేశ్వరరావు, సీహెచ్ సుబ్రహ్మణ్యం, ఎస్‌కే కాశీం, సీహెచ్ శర్మ, వేమూరి శ్రీనివాసులు, మహమ్మద్‌అలీ, ఆదాం, మస్తాన్, మునగ రామారావు, కైపు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వీరభద్రాపురం సర్పంచ్‌గా అరుణకుమారి



అరుణకుమారికి నియామక పత్రం అందజేస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

యర్రగొండపాలెం: మండలంలోని వీరభద్రాపురం పంచాయతీ ఉప సర్పంచ్ ముటుకూరి అరుణ కుమారి శనివారం సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆమెకు ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్ నియామకపత్రాన్ని అందచేశారు. సర్పంచ్‌గా కొనసాగుతున్న ఆలేటి ఆశీర్వాదం అనారోగ్య కారణంగా దీర్ఘకాలిక సెలవు పెట్టారు. ఈ కారణంగా జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈవోపీఆర్డీ నిర్వహణలో సర్పంచ్ అరుణకుమారికి సర్పంచ్ బాధ్యతలు అప్పచెప్పామని ఎంపీడీవో తెలిపారు. సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకున్న అరుణకుమారిని ఎంపీపీతో పాటు జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ ఎం.ఆదిశేషు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా అభినందించారు.

కేజీబీవీలో సంక్రాంతి సంబరాలు



రంగవల్లులు తీర్చిదిద్దుతున్న బాలికలు, ఉపాధ్యాయినులు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో శనివారం ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ పర్యవేక్షణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. ఉపాధ్యాయులు,బాలికలు రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలతో అలంకరించి భోగి మంట వేశారు. బాలికలుప్రదర్శించిన హరిదాసు, ఎరుకలసాని, పల్లెపడుచుల వేషధారణలు ఆహూతులనుఆకట్టుకున్నాయి. ఎల్లెల్లో సంక్రాంతినిప్రతిబింబించేలాబాలికలు ప్రదర్శించిన నాటిక అలరించింది.

తర్లుపాడులో..

తర్లుపాడు: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ రంగోలిలో విద్యార్థులు బృందాలుగా ఏర్పడి సైన్స్ చిత్రపటాలకు రంగులద్దారు. న్యాయనిర్ణేతలుగా లూథరన్ హైస్కూల్ హెచ్‌ఎం కెజియారాణి, ఉపాధ్యాయులు నారాయణం తులసీ, రేవతిలు వ్యవహరించారు. విద్యార్థులకు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సర్పంచ్ వరాలు, హెచ్‌ఎం సుధాకర్ బహుమతులు అందజేశారు. విద్యార్థులు హరిదాసుల వేషంలో అలరించారు.



తర్లుపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో హరిదాసుల వేషంలో విద్యార్థులు